# ఉన్నోళ్ళు

## చిట్టారెడ్డి సూర్యకుమారి

మధ్యాహ్నం వేళ సూర్యుడు ఆకలితో మండి పడు తున్నట్లున్నాడు. ఆ వేడి భరించలేనట్లు ఆ పూరిళ్లు ముడుచుకుని కూర్చున్నట్టుంది.

ముడుచుకున్న పూరింటి వసారాలో మిషన్ తొక్కుతూన్న వరలక్ష్మి తడిక సందులోంచి దోవమీదకు చూసింది, అమ్మ వస్తుందేమోనని.

బడినుంచి వచ్చిన తమ్ముడు పలకా, పుస్తకం చాపమీదకువిసిరి ఆడుకోటానికివెళ్ళాడు. ఆటల్లో ఆకలి మరచి పోయామని వెళ్ళిన వాడు ఒకటి, రెండు సార్లువచ్చి చూశాడు, అమ్మవచ్చిందేమోనని—అన్న తెచ్చిందేమోనని.

కూలి పనికి వెళ్ళిన నాన్న చీకట పడే వేళకి వస్తాడు. వస్తూ కూలి డబ్బులతో, బియ్యం పప్పులు తెస్తాడు—తెచ్చిన రోజు మిగిలితే చద్ది అన్నం తిని, నాన్న పనిలోకీ, తమ్ముడు బడికీ పోతారు. అమ్మ ఆఫీసర్ గారింట్లో పాచిపనికి వెళ్ళుతుంది.

వరలక్ష్మి ఎనిమిదో క్లాసు వరకు చదువుకుంది. ఇంకాచదవాలని వున్నా బీదతనం చదువు కోనీయలేదు. వెనుక బడిన జాతుల వారికి కలెక్టర్ ఆఫీసులో కుట్టుమిషన్ నేర్పించి మిషన్లు ఇస్తారంటే తనూ వెళ్ళి మిషన్ నేర్చుకుని మిషన్ తెచ్చుకుంది. మిషన్ ఇంటికి వచ్చేంతవరకు గుండె పీకుతూనే వుంది. ఎక్కడ తను వెనుకబడిన జాతికాదని తెలుస్తుందోనని భయంతో బీదోళ్ళు వెనుక బడిన జాతివారికంటే హీనాతి హీనమైన వాళ్ళని తనను అడగ వచ్చిన వాళ్ళకి చెప్పాలనుకుంది వరలక్ష్మి.

అప్పుడే ఎండలో నుంచి వచ్చిన ఆదెమ్మ కళ్ళు చిట్లించి చూస్తూ "వరలక్ష్మీ? బబితమ్మ పెళ్ళి నిశ్చయమైంది సరిగ్గా నెల రోజులకి ముహూర్తం పెట్టుకున్నారు." సంబరంగా అంది. చినిగిన లంగా కుట్టుతున్న వరలక్ష్మి తలెత్తి తల్లివైపు చూసింది.

ఎనిమిదో క్లాసువరకు బబిత, వరలక్ష్మి కలిసి చదువుకున్నారు. బబిత ఇంట్లోనే ఆదెమ్మ పనిచేస్తుంది—ఇక ఆ ఇంట్లో సందడి, పెళ్ళి పనులు, వూహిస్తూ సంబరంగా వచ్చింది ఆదెమ్మ. బబిత వయసున్న కూతురు ఇంట్లోవుంది, పెళ్ళిచేయాలి అన్న తలంపే లేనట్టున్న తల్లిని చూసి కళ్ళు మిషన్వైపుకు మళ్ళించింది.

ఆ రోజు నుంచే బబిత ఇంట్లో పని మొదలైంది. బబిత అమ్మగారు వసుంధర మద్రాస్ వెళ్ళారు. నూటొక్కచీరలు కొనుక్కు వచ్చారు. ఆదెమ్మకు ఆ చీరలు చూపిస్తూ "వరలక్ష్మికి మిషన్ వుంది కదూ చీరలకి ఫాల్స్, పైట చెంగులు కుట్టివ్వమను" తీయగా నవ్వుతూ మృదువుగా చెప్పింది వసుంధర

"అబ్బా! ఎన్నిచీరలు!" అమ్మగారి గొప్ప తనానికి మురిసి పోతూ చేతులు కడుక్కుని పైట చెంగుకు తుడుచుకుని చీరలను ముట్టుకుంది "ఆదెమ్మా! మిషన్



ఇక్కడికే తెచ్చి కుట్టిస్తే బాగుంటుందనీ! అక్కడా ఇక్కడా పడేస్తే చీరలు సరి ఐతాయేమో!" అంది

"అవునవును" అంటూ వరలక్ష్మికి ఇష్టం లేకపోయినా మిషన్ తరలించింది ఆగెమ్మ్ర

చీరనుగాక, లోపలి లంగాలు, దిండు కవరు, ఇంకా ఏం కావాలో వరలక్ష్మి ముందువేసి అర్జంటుగా కుట్టివ్వమని అడిగేది వసుంధర

వరలక్ష్మి వరండాలో బట్టలు గుట్ట ముందు కూర్చుని తలెత్తకుండా — కుట్టుపనిలో నిమగ్నమైపోయింది

చీరకు ఒక ఫాల్ కుట్టినందుకు రెండు రూపాయలు తీసుకుంటాడు బాంబే టైలర్స్ వందకు పైగా చీరెలు, దిండుకవర్లు, రిపేర్ చేసిన జాకెట్లు అవీఇవీ కుట్టినందుకు కనీసం రెండువందల యాభై రూపాయలువస్తాయి. అమ్మగారు దయదలిస్తే మూడు వందలు ఇవ్వవచ్చు. ఆ వచ్చేమూడు వందల రూపాయలకు ఏమేమి చేయవచ్చో మనస్సులోనే లెక్కవేయసాగింది వరలక్ష్మి. వచ్చేది వర్షాకాలం. ఒక యాభై రూపాయలతో ఇంటికి కప్పువేయించుకుంటే వెచ్చగా పడుకోవచ్చు నాన్నకి, తమ్ముడికి బట్టలు కొనవచ్చు, పండుగకు కొత్తబట్టలు తీసుకుని ఎన్ని నెలలైందో! అలాగే వెండి మువ్వల పట్టీలు కొనుక్కోవాలి.... అలా వరలక్ష్మి కలలుకంటూ పున్నోళ్ళ ఇంట్లో వేడుక ఎంత ఆడంబరంగా జరుగుతుందో చూస్తోంది.

బబితకు అందం వుంది. చదువుంది. ఆఫీసర్ కూతురు, మరో ఆఫీసర్ కి భార్య అవుతోంది! ఆ స్త్రీరులు; బోలెడంత కట్నం ఇస్తున్నారు. కళ్ళు జిగేల్ మనిపించే నగలు చేయిస్తున్నారు. అటు మద్రాస్ ఇటు హైదరాబాదుకు వెళ్ళి చీరెలు కొంటునేవున్నారు.

అయ్యగారి కూతురికి పెళ్ళి అని బియ్యం నుంచి, జీడిపప్పు వరకు బస్తాల్లో దింపుతునే వున్నారు. వూరికే వచ్చినవాటిని ఎంతో ఆప్యాయంగా ఇంట్లో భద్రపరుస్తున్నారు వసుంధరగారు నగదు రూపంలో ఇచ్చేవాళ్ళు ఇస్తూ అమ్మగారి దీవెనలు పొందుతున్నారు. ఆ వైభవానికి వరలక్ష్మి ఆశ్చర్యపడసాగింది.

ఎప్పుడు తెల్లవారుతుందో, ఎప్పుడు పొద్దు వాలిపోతుందో! గుర్తించకనే రోజులు అలా గడిచి పోయాయి పనిలో. రేపు పెళ్ళి అనగా వరలక్ష్మి మిషన్ మీద నుంచిలేచింది

బబిత పెళ్ళి వైభవంగా జరిగింది-ఆ వేడుకలు కన్నెపిల్లలకు ఏవోతీయని వూహలు రేపాయి. ఆ శుభ ఘడియకె వారి మనస్సులు పురకలు వేశాయి. వరలక్ష్మికి పున్నోళ్ళ పెళ్ళి చూడడం ఇదే మొదటి సారి. అసలు తనకి పెళ్ళిఅవుతుందా!అయినా మరొక కూలికి భార్య అవుతుంది. ఈ గుడిసె నుంచి మరో గుడిసెకు పోతుంది. అతను కూలిడబ్బులు తెచ్చిన రోజు అన్నం వండుతుంది-లేనిరోజు కాళ్ళు కడుపులో ముడుచుకుని పడుకుంటుంది. తనకు వచ్చే డబ్బుల్లో మువ్వల పట్టీలు కొనుక్కుంటాను అని అంటే అమ్మ తనేదో గొంతెమ్మ కోరిక కోరినట్లు చూసి "ఆడబ్బులో నా చీటిడబ్బు చేర్చి నీ పెళ్ళి చేయాలి" వరలక్ష్మి అంది. చీటిడబ్బు రెండు వందలు కలిపితే మొత్తం ఐదు వందలవుతుంది. బబిత కట్టిన చీర ఖరీదు అవదు తనపెళ్ళి వారి జీవితాలకి తన బ్రతుకును పోల్చుకోను భయంవేసింది. వరలక్ష్మి దీర్ఘంగా నిట్టూర్చి లేచి నిల్చుంది. పెళ్ళి తంతు పూర్తి అయింది. లోపల హాల్లో విందు మొదలైంది. వసుంధరగారు- అయ్యగారితో కలిసి పంక్తి పంక్తికి వెళ్ళి అడిగి అడిగి, వడ్డిస్తున్నారు. వద్దు అంటున్నా బలవంతం చేసి విస్తర్లల్లో వడ్డిస్తూనేవుంది పిల్లలు లడ్డూలతో ఆడుకొంటూ ఎక్కువై విసిరి కొడుతున్నారు.

మూడు గంటలైంది. పనివాళ్ళు భోజనం చేయటానికి ఏదోపని అడ్డు తగుల్తూనే వుంది

వరలక్ష్మి నిలుచుని, నిలుచుని పుస్సూరంటూ ఇంటికి వెళ్ళిపోయింది.

అర్ధరాత్రి దాటాక ఆదెమ్మ వచ్చి పడుకుంటుంటే 'ఏంతెచ్చావే' అన్నాడు ఆదెమ్మ భర్త పడక మీద నుంచిలేస్తూ'ఏంతెచ్చాను? నాకాళ్ళు నాచేతు'లుఅంటూ పైటచెంగులో కట్టుకున్న లడుతీసి భర్తచేతుల్లో వుంచింది. అమ్మగార్కి వచ్చిపోయే చుట్టాలకి మర్యాద చేయటంలో సరిపోయింది.వచ్చినవాళ్ళంతా బాగా వున్నవాళ్ళు. ఒక్కొక్క అమ్మగారు గంటకోచీర మార్చారు పెళ్ళిలో. ఆసంబరం చూడటానికి రెండు కళ్ళూ చాలలేదు.

మిగిలిపోయిన పిండి వంటలు చిన్న చిన్న బుట్టల్లో నింపి బలవంతం చేస్తూ ఒక్కొక్కరి చేతికి ఇచ్చింది. కాని, అక్కడే నిలబడిన

## హెచ్చరిక

ఆకాశవాణి
వాతావరణ హెచ్చరిక
"అలలు
ప్రశాంతంగా వున్నాయని,
సముద్రంపై స్వారీ చేయకండి
దోచేయకండి-
ముడుచుకున్న కెరటాల్లో
మదువు కల్గి ముసలం పుడ్తే-
అలలు కరవాలాలు చాచి
అణగద్రొక్క వచ్చు-"
శాస్త్రజ్ఞులు చెబుతున్నారు
"ప్రళయానికి పూర్వం
ప్రకృతి స్తంభిస్తుందని...."

సి. హెచ్. కె. నాగేశ్వరరావు

తనకిగాని తన కొడిక్కిగాని ఇంద అని చేతిలో పెట్టలేదు. ఎవ్వరిచ్చారో లేక క్రింద డినది తెచ్చుకున్నాడో, కొడుకు తెచ్చి పచ్చాడు దాచమని, అది చెంగులో కట్టు ఇకుది.

వున్నోళ్ళు, వున్నవాళ్ళకే పెడతారు చూస్తూ చూస్తూ బీదోళ్ళ చేతిలో పెట్టను పున్నోళ్ళకి మనస్సు రాదు! అని అను కుంటూ నేలపైకి వొరిగింది అలసిన శరీ రం నేలకంటగానే నిద్రలోకి జారిపోయింది

ఆ నెలంతా పగలు నడుం వాల్చక పని చేసింది ఆదెమ్మ. చేసిన పనికి ఫలితం వుంటు దన్న ఆశతో అమ్మాయిగారి పెళ్ళికి కొత్త చీర తీసిస్తారని, ఆశతో మరీ, మరీ అమ్మ గారిక్కి తృప్తి కలిగేలా పనిచేసింది.

పెళ్ళి ఇంట్లో హడావుడి తగ్గిపోయింది. బబిత భర్తతో హనీమూన్‌కి కాశ్మీర్‌కు వెళ్ళింది

ఆరోజు వరలక్ష్మి వచ్చి వరండాలో వినయంగా నిలుచుంది; వాడిన పట్టుచీరలు ఇస్త్రీకి పంపుతున్న వసుంధర విసుగ్గా వరలక్ష్మి వైపు చూసి, లోపలికి వెళ్ళి నోట్లు తెచ్చి వరలక్ష్మికి ఇచ్చింది. వాటిని ఆప్యాయంగా రెండుచేతులు చాపి అందు కున్న వరలక్ష్మి కళ్ళు ఆశ్చర్యంగా విచ్చు కున్నాయి. ఆ రెండు పదుల నోట్లనుచూసి బిగ్గరగా అరవాలనీ, గుండె బాదుకుని ఏడ్వాలనిపించింది. కానీ ఏమి చేయ లేక, 'అమ్మా!' అంది.

నెలరోజులు తలెత్తకుండా పని చేసిన ఖరీదు ఇరవై రూపాయలా?

తను చేత్తోకుట్టిన నూటొక్క చీరలు— అలా అలల్లా గాలిలో తేలిపోతున్నాయి. వరలక్ష్మి కళ్ళముందు, కప్పు ఎగిరిపోయి అస్థిపంజరంలావున్న తనపూరిల్లు ముడుచు కుని కూర్చుంది. ఆ కప్పుపై నిలుచున్న వసుంధర దేగలా మారి పైకెరిపోతుంది, దాని నోట్లో తన వెండి మువ్వల పట్టీలు న్నాయి—

"ఏంటీ! గుడ్లు మిటకరించి చూస్తూ న్నావు! ఎంత కావాలేంటీ!" అంటూ వసుంధర మరో ఐదురూపాయల నోటు విసిరివెళ్ళింది వసుంధర. నోటును ఎత్తి కళ్ళకు అద్దుకుని, కూతురి చేతిలో వుంచి 'పదతల్లి' అని కూతురుని చూసింది ఆదెమ్మ. పెళ్ళికి లక్షలు ఖర్చు చేసిన వసుంధర తన కష్టార్జితం తనకి ఇవ్వటానికి ఎందుకు వెనకా డిందో! . వున్నవాళ్ళ మనస్సు అర్థం చేసుకోలేక వరలక్ష్మి దేవుడ్ని ప్రశ్నిస్తు న్నట్లు ఆకాశంవైపుకుకన్నులెత్తిచూసింది.

నేతిలో విచ్చు రూపాయల్లో దేశప్రగతీ, ధర్మచక్రం, ఆనకట్టలూ-అవి డబ్బెక్కు వయిన వాళ్ళకి! మరి బీదవాళ్ళకు—ఆ బొమ్మల్లో దేశప్రగతి, ధర్మచక్రం వంకర నడక-ఆనకట్ట వదలిన నీటిలో కొట్టుకు పోయే ఖర్మ.

ఒంగళానీడల్లోంచీ వెలుతుర్లోకి అడు గులు వేస్తున్నారు వాళ్ళు....

(AIR సౌజన్యంతో).